

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం,10 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# రసకందాయంలో ప.గో.జిల్లా కేంద్రం రాజకీయం!





- భీమవరం నుండి తరలించొద్దు
- కాదు నరసాపురంలోనే కావాలి
- కూటమి నేతల,వైసిపి నేత మధ్య మాటల యుద్ధం

**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా బ్యూరో :** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం వ్యవహారం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అటు వైసిపి,ఇటు కూటమి నేతల మధ్య మాటల యుద్ధంగా మారింది. నడుమ కూటమిలోని భాగస్వామి అయిన బిజెపిఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. నరసాపురం నాయకులు పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రమైన నరసాపురం లోనే జిల్లా కేంద్రంగా ఉండాలని మరోసారి ఆందోళన ప్రారంభించారు. భీమవరం లోనే జిల్లా కేంద్రం ఉండాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు భావిస్తున్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ పశ్చిమగోదావరి జిల్లా కేంద్రాన్ని భీమవరం లో కాకుండా ఉండి నియోజకవర్గ పరిధిలోకి తీసుకువెళ్లాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా



గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చిన విషయం విధితమే. పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంగా జిల్లాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి పశ్చిమగో పశ్చిమ గోదావరి జిల్లాను ఏలూరు

- తరువాయి 2లో..

# పేదల మెరుగైన వైద్యానికి గొప్పవరం సిఎం సహాయ నిధి

- కేవలం 1గంటలో రూ.1,50లక్షల ఎల్.ఓ.సీ.లు అందజేసిన మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్ న్యూస్:** పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని,డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి,అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఆగిరపల్లిమండలంలో అడవినెక్కలం గ్రామానికి చెందిన డి,సోనియా కుటుంబానికి రూ. 1.50లక్షల ఎల్.ఓ.సీ. పత్రాన్ని బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి,సోనియా కుటుంబ సభ్యులు తాము ఆర్ధిక ఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేకబాధపడుతున్నామని,ఏలినవారుఅర్ధకంగా ఆదుకోవాలని మంత్రివర్యులను కోరగా తక్షణమే

- తరువాయి 2లో..

# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఆయన జండా ఊపి వాహనాన్ని స్వయంగా నడిపారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఎత్తున వైద్య సాయం అందిస్తుందని తెలిపారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో 108 అంబులెన్స్ వాహనాలు మరమ్మతులు గురైన పట్టించుకోకపోవడంతో అరకొర సేవలే అందాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- తరువాయి 2లో..





# బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు

- దత్తత స్వీకారం ప్రభుత్వ నిబంధనల మేరకే జరగాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి దిశా నిర్దేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం మహిళా అభివృద్ధి – శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల రక్షణ విభాగ ఆధ్వర్యంలోమిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా బాలల సంక్షేమం,రక్షణ కమిటీపై కన్వర్జెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మిషన్ వాత్సల్య పథకం అమలుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేసి మంచి లక్ష్యాలను తీసుకురావాలన్నారు. సమాజంలో నిరాధరణకు గురైన బాలలకు రక్షణ కల్పించి వారికి మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా విద్య,ఆరోగ్యం, తదితర సౌకర్యాలను అందించి సమాజంలో వారిని అభివృద్ధి పథంలో నిలిపేందుకు మనమంతా సమష్టిగా కృషి చేద్దామన్నారు.జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న 19 గృహాలకు 19 మందికి మంజూరు కొరకు సిఫార్సు చేయడమైనదని తెలిపారు. ఇంకా లైసెన్స్ పొందకుండా ఉన్నవారు ఎవరైనా ఉన్నను వెంటనే ధరఖాస్తు

- తరువాయి 2లో..

# శక్తేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**భీమవరంమేజర్‌న్యూస్:**భీమవరంమండలం యనమదురు గ్రామంలో మంగళవారం శ్రీ పార్వతీ సమేత శక్తేశ్వర స్వామిపురాతన దేవాలయమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ఆలయ అర్చకులు మద్దిరాల సత్యనారాయణ, కొడమంచిలి చిన్న తమ్మిరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి ఆశీర్వచనాన్ని అందించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు తాహసిల్దార్ రావి రాంబాబు,వ్యవసాయ సహాయ సంచాలకులు

- తరువాయి 2లో..

# ఓటర్ల హక్కు హరించే ఎస్.ఐ.ఆర్.ఉపసంహరించుకోవాలి






**– సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఓటర్ల హక్కును హరించే ఎస్ ఐ ఆర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఎన్నికల కమిషన్ డిమాండ్ చేశారు. స్థానిక పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సదస్సుకు సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్త అయినా రవి మాట్లాడుతూ వాటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ఓటర్ల హక్కును హరించే ఎస్ ఐ ఆర్ ను ఉపసంహరించుకోవాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి లొంగిపోయే ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలని ఆయన అన్నారు. బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) రద్దు చేయాలని కోరారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం కేంద్ర బిజెపికి తొత్తుగా మారడం తగదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగమణి, పి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు జీవరత్నం,భాస్కర్, ముత్యాలమ్మ, వెంకట్రావు, సుధారాణి,నాయకులు సూర్యకిరణ్, ఎ.శ్యామల రాణి, ఇస్సాకు, అరుణ కుమారి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# రసకందాయంలో ప.గో.జిల్లా కేంద్రం రాజకీయం!

**మొదటిపేజి తరువాయి**

జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాగా విడివిడిగా ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఆనాడే నరసాపురంను పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని భారీ స్థాయిలో ఉద్యమం నడిచింది. ఆనాటి వైసీపీ శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు వైఖరి వల్లే జిల్లా కేంద్రం భీమవరంకు తరలి వెళ్లిందనే ఆరోపణలు అప్పటినుండి ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీల నుండి విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి.అయితే భీమవరం కేంద్రంగా ప.గో. జిల్లా ఏర్పాటు అయింది. ఒక ప్రైవేటు కాలేజీ భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఇప్పటికీ అక్కడే కొనసాగుతున్న నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ భవనాన్ని వేరే స్థలంలో నిర్మించాలనే జీవో కూడా జారీ చేశారు. అనంతరం గత ప్రభుత్వం అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పరిస్థితులలో మళ్లీ జిల్లా కేంద్రం సమస్య ఏర్పడింది. చివరకు అది రాజకీయ పార్టీల మధ్య రగడగా మారింది.అయితే విశేషంగా కూటమి ప్రభుత్వ పెద్దలే, ఎవరికి వారే, ప్రాంతాలుగా విడిపోయి, తమ ఉనికిని కాపాడుకోవడానికి, రాజకీయంగా తమ ప్రాభవాన్ని కోల్పోకుండా చూసుకుంటూ తిరిగి కార్యాచరణను ప్రారంభించారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు భీమవరం జిల్లా కేంద్రాన్ని ఉండి నియోజకవర్గంలోకి తరలించుకు వెళుతున్నారని, నూతన భవన నిర్మాణానికి సగం పైగా నిధులు సమకూరుస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని శంకుస్థాపనకు కూడా రావాలని ఆహ్వానించారని వార్తలు వెలువడ్డాయి. అది నిజమేనని వెల్లడయింది. దీనితో జిల్లా కేంద్రం అంశం మళ్ళీ రాజకీయ రగడగా మారింది. తొలుత వైయస్సార్సిపి నేత, శాసనమండలి చైర్మన్ కోయ్యే మోషన్ రాజు ఈ విషయంలో ఘాటుగా స్పందించారు. రఘురామ కృష్ణంరాజు జిల్లా కేంద్రాన్ని ఉండి లోకి తరలిస్తే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. భీమవరం సీనియర్ శాసనసభ్యులు, జనసేన పార్టీ నాయకులు పులపర్తి రామాంజనేయులు ( అంజి బాబు ) జిల్లా కేంద్రం తరలింపు పై వెంటనే స్పందించాలని, లేకుంటే చరిత్ర హీనుడు అవుతారని, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కూడా ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని భీమవరం నుండి తరలి పోకుండా చూడాలని కొయ్యే మోషన్ రాజు పేర్కొన్నారు. దానికి ఎమ్మెల్యే అంజిబాబు జవాబు ఇస్తూ భీమవరం జిల్లా కేంద్రంగానే ఉంటుందని ప్రకటించగా, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ కూడా జిల్లా కేంద్రం విషయంలో ఎవరికి అపోహలు లేకుండా చేద్దామని జవాబు ఇచ్చారు. ఇదిలా ఉండగా నరసాపురంలో మరోసారి తెలుగుదేశం, జనసేన పార్టీల ముఖ్య నాయకులు నరసాపురం కేంద్రంగానే జిల్లా ఏర్పాటు చేయాలని ఉద్యమం ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు, జనసేన నేత బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు,డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, తదితరులు నరసాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు వారు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, డాక్టర్ నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. మరో వైపున డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రస్తుతానికి మౌనముద్రలో ఉన్నారు. జిల్లా కేంద్రం రాజకీయం ఈ విధంగా రసకందాయంలో పడింది. కూటమినేతల మధ్యనే మాటల పంతాలు, పట్టింపులు ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రాన్ని భీమవరం నుండి తరలించరాదని శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు అంటుంటే, పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రమైన నరసాపురంనే జిల్లా కేంద్రంగా చేయాలని చేయాలని జనసేన, టిడిపి నేతలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తుంటే,ఉండి టిడిపి శాసనసభ్యులు , శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు ఉండి నియోజకవర్గంలోకి జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లే ప్రయత్నాల్లో నే ఉన్నట్టు సమాచారం. అవసరమైతే తాను ప్రతిపాదిస్తున్న జిల్లా కేంద్రం ప్రాంతాన్ని భీమవరం మున్సిపాలిటీలో విలీనం చేయవచ్చని కూడా గతంలో ప్రకటించారు. ఈ విధంగా జిల్లా కేంద్రం రాజకీయం కూటమి నేతలు,వైసిపి మధ్య చర్చనీయాంశంగా, ప్రాధాన్యత కలిగిన విషయంగా మారింది. అయితే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# స్నేహ వారధి అండర్ గ్రౌండ్ సమస్య శాశ్వతంగా పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పవర్ పేటలో ఉన్న రాజీవ్ స్నేహ వారధి అండర్ గ్రౌండ్ కాజ్వే సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆందోళనకు దిగింది అండర్ గ్రౌండ్ కాజ్వే వద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నిత్యం వేలాది మంది ప్రయాణించే అండర్ గ్రౌండ్ కాజ్వే నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు పెరిగిన టెక్నాలజీ ఉపయోగించి భూగర్భం నుండి నీరు రాకుండా నియంత్రించే అవకాశం ఉన్న నియంత్రించే అవకాశం ఉన్న కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు సాధారణ వర్షానికి సైతం కావే మూతపడడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు నాచు పట్టి జారి పడుతుంటే నిస్సహాయంగా చూడటం మినహా అధికారులు చేసిందేమీ లేదన్నారు ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పివి రామకృష్ణ తెల్లం రామకృష్ణ మొడియం నాగమణి ఏ శ్యామలారాని అరుణ్ కుమారి కారం భాస్కర్ జే గోపి,ఐ దుర్గారావు సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటింగ్ కొచ్చి అంతా దోచుకెళ్లాడు



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడిలోని ఓ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలో భారీ చోరీ జరిగిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. డీఎస్పీ రవిచంద్ర వివరాల మేరకు ఓ ఆడిటర్ కంపెనీలో గోల్డ్ ఆడిట్ చేయడానికి వచ్చాడు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిట్ చేశాడు. అనంతరం లోకల్ ఉద్యోగులను బొండాం తెమ్మని బయటకు పంపి మొత్తం బంగారం తో పరారయ్యాడు. గోల్డ్ విలువ సుమారు. రూ.2.5 కోట్లు ఉంటుందన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పేదల మెరుగైన వైద్యానికి గొప్పవరం సిఎం సహాయ నిధి

**మొదటిపేజి తరువాయి**

స్పందించి, సుమారు, రూ.1.50లక్షల ఎల్.ఓ. సీ.పత్రాన్ని అందజేసారు. మంత్రివర్యులుగతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి రామానాయుడు

**మొదటిపేజి తరువాయి**

ఆలోచనతో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో 21 వాహనాలు ఉండాల్సి ఉండగా 11 వాహనాలు కొత్తవి మంజూరయ్యాయని, తొలిగా నాలుగు వాహనా లు వచ్చాయని చెప్పారు. మరో 10 వాహనాలకు మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపా రు. గత ప్రభుత్వం రద్దు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి ను రద్దు చేయగా ఈ మంచి ప్రభుత్వం పునరుద్ధరించి పేద మధ్యతరగతి వర్గాలకు సాయం అందిస్తుంది అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం మందిస్తున్నట్లు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే 14 నెలల్లో 6.50 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధిగా అందజేసినట్లు మంత్రి రామానా యుడు తెలిపారు. రాష్ట్రంలో మేలు చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

## బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు

**మొదటిపేజి తరువాయి**

చేసుకోవాలని లేని పక్షంలో అటువంటివి నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు గ్రామస్థాయి కమిటీల్లో కన్వీనర్లుగా ఉన్నారు కాబట్టి కచ్చితంగా ప్రతినెల ఫిక్స్ చేసిన రోజున వారు బాలసంక్షేమ కమిటీ వారి తోటి మీటింగు నిర్వహించి బాలల సమస్యల గురించి గ్రామస్థాయిలో చర్చించవలెనని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే కేసులు నమోదు చేయాలని, ఎటువంటి సమాచారం వచ్చినా అనుమానం వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 40 బాల్య వివాహ కేసులు నమోదు కాగా వెనువెంటనే స్పందించి నిలుపుదల చేసి, వారికి కౌన్సిలింగు నిర్వహించి వారికి తిరిగి చదువు కొనసాగించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫోక్సో చట్టం కింద ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 83 కేసులు నమోదు కాగా 77 మందికి విద్యను కొనసాగించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 2022 సంవత్సరంలో రిజిస్టరు అయిన ఫోక్సో కేసులు ఫోక్సో కోర్టు నుండి వెలువడిన తీర్పులు బాధితులకు న్యాయం కలిగినందుకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఐసిడియస్ పిడి ఏ.శారద, డిసిపివో డా.సి.హెచ్.సూర్య చక్రవేణి, కార్మిక శాఖ డిప్యూటి కమీషనరు పి.శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వమోహన్ రెడ్డి జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేందర్ రెడ్డి, డిసిహెచ్ యస్ డా.బి.పాల్ సతీష్ కుమార్, సంబంధిత అధికారులు, మిషన్ వాత్సల్య నోడల్ అధికారి ఇ.తులసి, జిల్లా ప్రభుత్వ ఆస్పుటల్ సూపర్డెంటు డా.యం.యస్. రాజు, సిడబ్ల్యూసి సభ్యులు సి.హెచ్.రాజేశ్వరరావు, పుచ్చల వెంకటేశ్వరరావు, కెల్లా హైమావతి, తదితర ప్రభృతులు పాల్గొన్నారు.

## శక్తేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**మొదటిపేజి తరువాయి**

కె.శ్రీనివాసరావు,ఎంఏఓవై.శ్రీనివాస్,వీఆర్వో నాగరాజు,పంచాయతీ సెక్రెటరీ పి.వీర్రాజు,గ్రామ సర్పంచ్ బి.రామమూర్తి, మేక బాబ్జి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షిఫ్ట్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అనుబంధ సంస్థ జంగారెడ్డిగూడెం డివిజన్ సమావేశం స్థానిక టౌన్ హాల్ నందు మంగళవారం డివిజన్ అధ్యక్షులు దొండపాటి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల కాశి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేటర్లను బలవంతంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫీల్డ్ వర్క్ లకు పంపించడం వల్ల షిఫ్ట్ ఆపరేటర్లకు ప్రమాదాలు గురవుతున్నారని ఈపిడిసిఎల్ సిఎండి షిఫ్ట్ ఆప్టర్న్లాన్ ఫీల్డ్ వర్కర్లను వాడొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఈయన ఇష్టానుసారంగా షిఫ్ట్ ఆపరేటర్లను ఇబ్బందులు గురి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు ఉన్నతాధికారులు కలగజేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలియజేశారు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ డీఈఈ వారు షిఫ్ట్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేయడాన్ని ఖండించారు. ఏమి జరిగినా డీఈఈ జే ఆర్ జి వారే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కే విగ్నేష్ మాట్లాడుతూ యూనియన్ విద్యుత్ కాంట్రాక్టర్కు కార్మికులకు అండగా ఉంటుందని షిఫ్ట్ అప్డేటర్లకు సహాయముగా నైట్ వాచ్మేన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. బండ్రెడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ విషయంను ఏపీ ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ విశాఖపట్నం వారికి లిఖితపూర్వకంగా యూనియన్ తరపున ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కే హనుమంతరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలిన సత్యనారాయణ ఏఐటీయూసీ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి కే వసంతరావు యూనియన్ సభ్యులు కే కృష్ణ చైతన్య నాగేంద్ర కిషోర్ ఉమామహేశ్వరరావు అంబేద్కర్ వినయ్ సతీష్ శ్రీనివాస్ తో పాటు డివిజన్ పరిధిలోని ఏపీ ట్రాన్స్కో ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం సీఎం సహాయ నిధి

**- 31 మందికి రూ.21 లక్షలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి వైద్యపరంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గంలోని 31 మంది లబ్ధిదారులకు రూ 21,17,909 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు వారికి అందించారు. ఆపదలో ఉన్న వారికి పేదవారికి అభయ హస్తం సీఎం సహాయ నిధి అని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో 18 విడతలుగా 282 మందికి రూ 2,57,18,877లను అందించామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ 'లంకా'కు టిడిపి నేతల అభినందనలు



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్:** అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్,బహిరంగ సభ ప్రాంగణం వద్ద,నూతనంగా కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా ఎన్నికైన ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు ఉండి మాజీ శాసన సభ్యులు మరియు,ఎ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం ఎ యమ్ సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు వున్నారు.

# ఆర్థిక విద్యారంగ సమస్యలపై రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



**యలమంచిలి,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారానికై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాలలో రణభేరి ప్రచార జాతాలను నిర్వహిస్తుందని ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి కృష్ణ గుంటూరు,తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ ప్రాంతాలలో అన్ని పాఠశాలలను కలుస్తూ ఉపాధ్యాయులను చైతన్యవంతులను చేస్తూ సమాజానికి సమస్యలను తెలియచేస్తూ రణభేరి ప్రచార జాత జరుగుతుందని యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక మేడపాడు సెంటర్లో యుటిఎఫ్ స్తూపం వద్ద రణభేరీ ప్రచార జాత గోడపత్రికను ఎలమంచిలి మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారుఈ జాత 15వ తేదీన తునిలో ప్రారంభమై 18వ తేదీ ఉదయం చించినాడ వద్ద పశ్చిమగోదావరి జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. ఈ జాతకు ఉపాధ్యాయులు స్వాగతం పలికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో ఐదు జాతాల ముగింపు అనంతరం సెప్టెంబర్ 25వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సభను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుత్తిందివి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంతం రామమూర్తి నాయుడు, గౌరవాధ్యక్షులు వెలుగొట్ల జగ్గారావు, కోశాధికారి వర్ధనపు సందీప్ కుమార్,యుటిఎఫ్ జిల్లా నాయకులు పోలిశెట్టి క్రాంతి కుమార్, కార్యదర్శులు కుసుమ శరత్ బాబు,మల్లుల శ్రీధర్, కేత అబ్బులు, జవ్వాది నాగేశ్వరరావు, మండపాక రాంబాబు, ముద్దల బాపిరాజు, సీనియర్ నాయకులు రామేశ్వరపు సత్యనారాయణ, ఉపాధ్యా యులు ఎం ఎన్ వి శ్రీదేవి, సిహెచ్ స్వరూప,ఎస్ రాజ్యలక్ష్మి, పి కిషోర్, కే సుబ్బారాయుడు,ఎస్ వెంకటేశ్వరరావు, బి హనుమంతరావు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్మన్ బొబ్బా రాము అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ దేవినేని వారి గూడెం గ్రామానికి చెందిన కమ్మ రామకృష్ణ కి స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కృషితో ముఖ్యమంత్రి సహాయనిది నుంచి వచ్చిన 81 వేల రూపాయల చెక్కును రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి విజయ్ బాబు,పార్టీ నాయకులు పాకలపాటి మాణిక్యాల రావు, పాకాలపాటి గోపి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ సక్కు కుమారితో యాదవ నేతల భేటీ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి) అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థల డైరెక్టర్గా నియమితులైన ముమ్మిడి చింతయ్య సక్కు కుమారిలను మంగళవారం ఉదయం వారి నివాసము వద్ద యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి దృశ్యాలువా కప్పి ప్రసాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా యాదవ సంఘం యూత్ అధ్యక్షులు కాట్లు బాలకృష్ణ, యాదవ సంఘం పాల్గొన్నారు.

## బుజ్జి గణనాధుని అన్న సమారాధన



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** సొసైటీ పెట్రోల్ బంక్ ఎదురుగా రాజేష్ కాంప్లెక్స్ నందు బుజ్జి గణనాధుని 2వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం రాజేష్ ఆధ్వర్యంలో రుచికరమైన వివిధ రకాల పిండి వంటకాలతో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొగతడకల సంజయ్ ప్రారంభిం చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామస్తులు వెయ్యి మంది స్వామివారి ప్రసాదాన్ని సేకరించారు.

## అందుబాటులోకి యూరియా : వ్యవసాయ అధికారి పోసారావు



**కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్ :** రైతులు యూరియాపై అపోహలు నమ్మవద్దని కొయ్యలగూడెం మండలం వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మరియు ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న స్టాకు కలిపి మొత్తం 90 మెట్రిక్ టన్నుల యూరియా మండలం కేంద్రాలలో అందుబాటులో ఉందని అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి కె.వి.ఎన్. పోసారావు తెలియజేశారు. కొయ్యలగూడెం మండలం గవరవరం స్థానిక సొసైటీ వద్ద ఏర్పాటు చేసినటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటకు కు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, అమోనియా ఎరువులలో నత్రజని తో పాటు సల్ఫర్ ఉండుటవలన ఆయిల్ ఫామ్ పంటకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు రైతులు వేసే రెండో పంట మొక్కజొన్నకు యూరియాను ప్రభుత్వం దసలవారీగా సరఫరా చేస్తుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ సత్యనారాయణ రాజు,పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డైరెక్టర్ రాచూరి సీతారామయ్య,ఉద్యావన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై వైసిపి భారీ ర్యాలీ






**– ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి చెరుకువాడ, ముదునూరి**

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** వైసీపీ అధ్యక్షులువై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలో జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ఆధ్వర్యంలో అన్నదాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ముదునూరి ప్రసాద రాజు ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో నిరసన ర్యాలి చేపట్టారు.అనంతరం ముదునూరి ప్రసాద రాజు మీడియాతో మాట్లాడుతూరైతన్నకు బాసటగా వైయస్సార్సీపీ ఉంటదని చెప్పారు. యూరియా సహా రైతులుకు అవసరమైన ఎరువులును వెంటనే పంపిణీ చేయాలి అని డిమాండ్ చేసారు. ఉచిత పంటల భీమాను పునరుదించి అందరకి వర్తింపజేయాలని అన్నారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలిని ప్రభుత్వాని డిమాండ్ చేసారు.

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చెరకు రైతుల బకాయిలు చెల్లించాలని, కార్మికుల వేతనాలు చెల్లించడంతో పాటు, కార్మికుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వాలి డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రైతులకు అండగా ఉంటుందని ప్రసాద్ రాజు అన్నారు. అనంతరం ఆర్డీవో దాసి రాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు, పాలకొల్లు నియోజకవర్గఇంచార్జ్ గుడాల గోపి, నర్సాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన శిక్షణ




**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి అధ్వర్యంలో భీమవరం ఏరియా ఆసుపత్రిలో ఎన్.సి.డి.4.0 సర్వేలో భాగంగా నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల సిహెచ్ఓ లకు (ఎంఎల్‌హెచ్‌పి) శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లక్ష్మణ్ జీతానంద్ మాట్లాడుతూ ఈ సర్వేలో క్యాన్సర్ నీ ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించవచ్చు అని పేర్కొన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పిస్తూ దానికి సంబంధించిన శిక్షణ నాలుగు పి.హెచ్.సిల ఎం.ఎల్.ఎచ్.పిలకు జరిగింది. ఈ కార్యక్రమం లో ఓరల్ క్యాన్సర్ గురించి డెంటల్ వైద్యులు డా.అబ్దుల్ హమీద్,బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ గురించి గైనకాజిస్ట్ డా.శివ రంజనీ, డా.సుబ్బలక్ష్మి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కే.ఎం.ఆర్ కిషోర్,పి.ఓ.యూ నోడల్ ఆఫీసర్ డా.శ్రీ లక్ష్మి,జిల్లా టి.బి అఫీసర్ డా.రవి,జిల్లా ఎపిడెమోలాజిస్ట్ గాతల సుభాష్,డా.మౌనిక, డా.భారతి,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని పరిశీలించిన విప్ నాయకర్,బండారు



మొగల్తూరు,మేజర్ న్యూస్ : మొగల్తూరు నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో మంటలు చెలరేగి దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఘటనా స్థలాన్ని మంగళవారం స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఈ సంఘటనలో గల వాస్తవ కారణాలను తక్షణమే వెలికితీయాలని, పోలీసు శాఖకు ఆదేశించారు.దేవాలయ భక్తుల భద్రతకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత ఎక్కడుందో చెప్పండి

**– ప్రభుత్వంపై బురదజల్లేందుకు వైసిపి కుట్ర**

**– డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ**



**నర్సాపురం,మేజర్ న్యూస్:**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,యూరియాతోపాటు కాంప్లెక్స్ ఎరువులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం నరసాపురంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. వైసిపి పార్టీ కూ టమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఎరువులు అందుబాటులో లేవని రాదాంతం చేస్తుందని అన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి రంగనాథరాజు చేస్తున్న ఆరోపణలలో నిజం లేదన్నారు. వారితో పాటు మరి కొంతమంది నాతో వస్తే గోడౌన్లో ఉన్న ఎరువులను చూపిస్తామని ప్రభుత్వంపై బురదజల్లే ఆలోచన మానుకోవాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందజేస్తు న్నామని నరసాపురంతో సహా అన్ని కేంద్రాలలోనూ అవసరానికి సరిపడా ఎరువులను సిద్ధం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సొమ్ము ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకున్నాయని, అలాగే పంట సీజన్ ప్రారంభం కాకముందే ముందస్తుగా ఎరువులను సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులను రెచ్చగొట్టే పద్ధతి వైసిపి మార్చుకోవాలని మురళి కృష్ణ అన్నారు.

# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బిజెపి కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కట్నేని లక్ష్మి కృష్ణ ప్రసాద్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీజేపీలో క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పార్టీకి విధేయుడై పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్‌కు బిజెపి పక్షాన ఈ అవకాశం దక్కింది. కమ్మ కార్పొరేషన్‌లో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఉండగా కృష్ణ ప్రసాద్ సైతం ఒకరిగా నియమితులయ్యారు. ఆయన నియమాకం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## పంచాయతీ పరిపాలన, వనరుల వినియోగంపై వర్క్ షాప్




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ మంగళవారం జిల్లా స్థాయి పంచాయితీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం కోసం పిఎఐ ఒక ముఖ్యమైన సాధనం అని తెలిపారు. ఈ సూచిక ద్వారా పంచాయతీల పరిపాలన, వనరుల వినియోగం, సేవల అందజేత, సామాజిక–ఆర్థిక అభివృద్ధి,పర్యా వరణ పరిరక్షణ వంటి అంశాలు అంచనా వేయబడతాయని పేర్కొన్నారు. పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు.అభివృద్ధిలో ముందంజలో నిలిచిన పంచాయతీలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, వెనుకబడిన పంచాయతీలు లోపాలను గుర్తించి మెరుగైన పనితీరు కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ సిబ్బందిని చైర్‌పర్సన్ అభినందించారు.

## కోర్టులలో కాంట్రాక్ట్ పోస్టుల నోటిఫికేషన్ రద్దు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా యూనిట్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ గత నెల 30వ తేదీన నోటిఫికేషన్ జారి చేయబడినదని,పరిపాలన కారణాలవల్ల నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.కనుక అభ్యర్థులు గమనించవలసినదిగా ఆమె కోరారు.

## బాలల సంక్షేమ సమితి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష





**ఏలూరు,మేజర్ న్యూస్ :**జిల్లా బాలల సంక్షేమ సమితి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇంతవరకు సిడబ్ల్యుసి ఏలూరు వారి ముందు హాజరు పరిచిన పిల్లల వివరాలు వారి ప్రస్తుత పరిస్థితి వారి కేసు వివరాలు అన్నింటితో కూడిన సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా బాలల సంక్షేమ సమితికి సంబంధించి ప్రతీ 3 నెలలకు ఒకసారి వారి కార్యకలాపాలపై నివేదిక సమర్పించాలని, బాలల సంక్షేమ సమితి లోని బాలల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలను తెలియజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్పర్సన్ పుచ్చల వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ శారద,బాలల సంక్షేమ సమితి సభ్యులు హైమావతి రాజేశ్వరరావు సిబ్బంది లక్ష్మి,జ్యోతి,జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి.హెచ్ సూర్యచక్రవేణి, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం అభివృద్ధికి ఎమ్మెల్యే బొలిశెట్టి కృషి ప్రశంసనీయం

**– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడి**



**ఢిల్లీ /తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మంగళవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఢిల్లీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం, ముఖ్యంగా తాడేపల్లిగూడెం అభివృద్ధి కోసం పలువురు కేంద్ర మంత్రులను కలిసి చర్చలు జరిపిన సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ ను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిబద్ధత, కృషి నిజంగా ప్రశంసనీయం అని అన్నారు. ప్రజల కోసం ఆయన చూపుతున్న అంకితభావం భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో పాటు బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, బిజెపి నాయకులు సోమేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# 12న జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు,జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని శ్రీహరి తెలియజేసారు.

# 27 వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన






**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎన్‌సిడిసిడి 4.0 సర్వేలో భాగంగా మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పిస్తూ దానికి సంబంధించిన శిక్షణ పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లకు ఇవ్వడం జరిగిందని,ఏఎన్ఎం లకు,ఎంఎల్ హెచ్ పి లకు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుచున్నదని డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం తెలిపారు. ప్రతి డివిజన్లో జంగారెడ్డిగూడెం డివిజన్ సంబంధించి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ లో నూజివీడు డివిజన్ సంబంధించి నూజివీడు ఏరియా హాస్పిటల్‌లో,ఏలూరు సంబంధించి ఏలూరు డిఎంహెచ్ఓ ఆఫీసు నందు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 27 వరకు కొన సాగుతాయన్నారు. ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణా కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ నరేంద్ర కృష్ణ,డాక్టర్ హెలీనా,డాక్టర్ అరవింద్, పిహెచ్ సి డాక్టర్లు పాల్గొన్నారు.

# లక్ష్మణేశ్వరం సొసైటీ చైర్మన్‌గా పార్థసారథి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా లక్ష్మణేశ్వరం మాజీ సర్పంచ్ చాగంటి పార్థసారథి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంగళవారం ఉదయం ఆదేశాలు వచ్చాయి. కమిటీ సభ్యులుగా దొంగ రామలక్ష్మి, గుండు బోయిన రాంబాబులను నియమించారు. పార్థసారథి నియామకం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు హర్షం తెలియజేశారు. ఇదిలా ఉండగా మంగళవారం సహకార సంఘం సిబ్బంది పార్థసారథిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్థసారథి సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వం నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్య కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని అన్నారు.

# ° పెనుగొండలో వైసిపి గ్రామ కమిటీ ఏర్పాటు

**– ఆసు నగరేశ్వరస్వామి అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక**



**పెనుగొండ, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాల మేరకు ఆచంట నియోజకవర్గంలోని గ్రామ కమిటీల ఏర్పాటులో భాగంగా పెనుగొండ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు బాబిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసు నగరేశ్వరస్వామిని పెనుగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం అత్యంత ముఖ్యమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ కమిటీలు కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షుడు ఆసు నగరేశ్వరస్వామి మాట్లాడుతూ మాజీ మంత్రి రంగనాథరాజు మార్గదర్శకత్వంలో పనిచేస్తూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తాను. ప్రజల సమస్యల పరిష్కారం,పార్టీ బలోపేతమే నా ప్రధాన ధ్యేయం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు చంద్ర మౌళీశ్వరరెడ్డి, పోడూరి రామయ్య, ఎం.చిరంజీవిరెడ్డి, వై.కె. చక్రపాణి, చిన్నం రామిరెడ్డి,సుంకర నాగబాబు,మండా సతీష్,నూలి పవన్,శరణ్ రెడ్డి,వి.శ్రీనివాసరెడ్డి, పిల్లి చాముండేశ్వరరావు, గుడాల ఏసు, మండల అధ్యక్షుడు బాబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భవ్య భీమవరం కార్యక్రమంలో భాగంగా కాస్మోపాలిటన్ క్లబ్ సహకారంతో చేపట్టిన వంశీకృష్ణ పార్క్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. అభివృద్ధి పనులు ఏ విధంగా జరుగు తున్నాయి. అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంశీకృష్ణ పార్కు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కు నందు వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే గేమ్స్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి, మున్సిపల్ డిఇ టి.త్రినాథ్ రావు,వై శ్రీనివాస్,సిటీ ప్లానర్ లక్ష్మి, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షులు పద్మరాజు,తదితరులు ఉన్నారు.

# రైల్వే ప్లాట్ఫామ్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైల్వే ప్లాట్ఫామ్ పై పడుకుని ఉన్న వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు పవర్‌పేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ ఒకటిపై మంగళవారం ఉదయం చోటుచేసు కుంది. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మృతుని వంటిపై బాక్సర్ ధరించి ఉండగా అతని చేతిపై గణేష్ టైలర్స్ అనే పచ్చబొట్టు మాత్రమే ఉంది వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని రైల్వే పోలీసులు సూచిస్తున్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

**– పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి : సిపిఎం నిరసన**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని.. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరులో కొత్త బస్టాండ్ సమీపంలోని వంతెన వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదానీ మీటర్లు వద్దు.. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, ఆర్.లింగరాజు, డి.ఎన్.వి.డి ప్రసాద్ మాట్లాడారు. గత ఎన్నికల ముందు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏరు దాటిన తర్వాత తెప్ప తగలబెట్టిన చందంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజలపై భారంపడేలా విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏ విధంగా బిగిస్తున్నారని ప్రశ్నించారు. పైగా ఇప్పుడు గృహ వినియో గదారులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని,దొంగ చాటుగా ప్రజలు ఆమోదం లేకుండా మీటర్లు బిగించడం దుర్మార్గమన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు,పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి.మంగరాజు, ఎస్.మహంకాళి రావు,తామా ముత్యాలమ్మ,నగర కార్యదర్శి పంపన రవికుమార్, నగర కమిటీ సభ్యులు వైయస్ కనకారావు, జె.గోపి, నాయకులు కె.లెనిన్, సిరి బత్తుల సీతారామయ్య, పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫుల్ నాలెడ్జితో సభకు రావాలి : తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ ఫాషా





**- సర్వసభ్య సమావేశంలో తాహసిల్దారు వ్యాఖ్యలకు సభ్యులు వాకౌట్**
**- తాహసిల్దార్ క్షమాపణ చెప్పాలంటూ ఎంపీపీ ,జడ్పిటిసిల నిరసన**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఆఫ్ నాలెడ్జ్ తో కాదు చట్టాలు తెలుసుకుని ఫుల్ నాలెడ్జితో సభకు రావాలని తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ ఫాషా వ్యాఖ్యలకు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , వైస్ ఎంపీపీ రాచూరి రాధ , సభ్యులు ఆగ్రహంతో సభ నుండి వాకౌట్ చేసి మండల పరిషత్ ప్రాంగణంలో నిరసనకు దిగారు. ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సభ ప్రారంభంలో మూడు శాఖలపై అధికారులు సమాచారాన్ని వివరించారు. ఈదశలో చినకామనపూడి సర్పంచ్ చిట్టూరి నాంచారయ్య చినకామన పూడిలో 2.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని రెవిన్యూ అధికారికి విన్నవించగా సమస్యను పరిష్కరించకుండా తప్పుదారి పట్టించారని సదరు సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేయగా దీనికి బదులిస్తూ సభ్యులు అయినా చట్టాలు తెలుసుకోవాలని ఆఫ్ నాలెడ్జితో కాదు ఫుల్ నాలెడ్జ్‌తో రావాలని అనడంతో ఎంపీపీ , శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, తాహసిల్దార్ వెళ్ళనీయకుండా క్షమాపణ చెప్పాలని నిలదీశారు. సభ్యులు మాట్లాడుతూ తాహసిల్దార్‌కు ఏ సమస్యను విన్నవించిన ఇదే ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాహసిల్దారును సస్పెండ్ చేయాలని ఎంపీపీ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మండలంలోని సమస్యలు పరిష్కారం చూపకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యులను అవమాన పరచడమేనన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు,సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తాహసిల్దార్ క్షమాపణతో నిరసన విరమణ తాహసిల్దార్ క్షమాపణ చెప్పాలంటూ మండల పరిషత్ ప్రాంగణంలో భీష్మించి కూర్చొని గంట పాటు నిరసన చేయగా వారి వద్దకు వచ్చిన తాహసిల్దార్ సభలో నేను చెప్పిన దాన్ని మరోరకంగా భావిస్తే అందుకు విచారిస్తున్నాను అనడంతో సభ్యులు నిరసన విరమించారు.

# ఆర్ఎస్ ఆశయాలు నెరవేర్చడమే నిజమైన నివాళి





**యలమంచిలి, మేజర్ న్యూస్ :** ఆర్.ఎస్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని రైతు సంఘం నాయకులు రుద్రరాజు చిన వర్మ అన్నారు. చించినాడ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, సిపిఎం నేత ఆర్ఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మండలంలోని చించినాడ గ్రామంలో ఆర్.ఎస్ స్మారక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన వర్మమాట్లాడుతూ గ్రామంలోఆర్ ఎస్ భౌతికంగాలేనప్పటికీ ఆయన ఆశలు బ్రతికే ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యం, వారి యోగక్షేమాల పట్ల ఎంతో శ్రద్ధ కలిగి ఉండేవారన్నారు. ఆ మహానేతను మరచిపోకుండా ప్రతి ఏటా ఆయన పేరున ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు ఈ శిబిరంలో మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ తనయుడు డాక్టర్ దిగుపాటి జితేంద్ర ( జనరల్ సర్జన్ ),డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి ( డెంటిస్ట్ ), డాక్టర్ రుద్రరాజు ఎస్.ఎస్ వల్లి, చంటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కే ఎస్ పి ఎస్ వర్మ, సేవలందించారు. 250 మందికి వివిధ వైద్య పరీక్షలు నుంచి 300 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్, యుటిఎఫ్ జిల్లా నాయకులు సరిపల్లి జయప్రభ,, వై ఎఫ్ ఐ నాయకుతెన్నేటి స్టాలిన్ మురాల రాజేష్, కెవిపిఎస్ నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, పొత్తూరి నరసింహారాజు జ్యోతి మల్లుల పుల్లారావు మల్లుల కోటి చింతపల్లి కొండ, కోరం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు బాసటగా వైయస్సార్ సీపీ ధర్నా






**- ఎరువుల బ్లాక్ మార్కెట్ నియంత్రించాలి : డిఎన్ఆర్**

**ఏలూరు,మేజర్న్యూస్:** ఎరువులు,యూరియా కొరతపై రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'అన్నదాత పోరు' కార్యక్రమం ఏలూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు నియో జకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్,ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ పుప్పాల వాసు బాబు, దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ కొఠారు అబ్బయ్య చౌదరి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఏలూరు ఫైర్ స్టేషన్ కూడలిలోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించి, అనంతరం కార్యకర్తలు నాయకులతో కలిసి కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ, రైతులు సంక్షోభంలో ఉంటే కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని, రైతులు యూరియా కోసం క్యూలో నిలబడితే దానిని కూటమి ప్రభుత్వం బఫే భోజనాలతో పోల్చటం దౌర్భాగ్యమని అన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వ్యవసాయం రైతులకు పండగల ఉండేదని ఆర్.బి.కెలను నిర్మించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు పంపిణి చేసిందని, పంట విత్తనాల పంపిణి వద్ద నుంచి దిగుబడి వచ్చిన పంట కొనుగోలు వరకు ఆర్.బి.కే.ల ద్వారా గత జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా అనంతరం ఆర్డిఓకి వినతి పత్రాన్ని సమర్పించారు.

## భీమవరం ఆర్డీవో కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా





**భీమవరం,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు "అన్నదాత పోరు – రైతన్నకు బాసటగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమవరం ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రం అందజేశారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేయాలని, ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పంటల ఇన్సూరెన్స్ అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ నరసింహ రాజు, వడ్డీ రఘురాం, మేడిది జాన్సన్, ఏఎస్ రాజు,గాదిరాజు రామరాజు, కామన నాగేశ్వరరావు, చవాకుల సత్యనారాయణ, నంద్యాల సీతారామయ్య, బొల్లెంపల్లి శ్రీనివాస్, చిగురుపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 10న నా పుట్టినరోజు వేడుకలకు దూరం

**- ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,**
**జనసేన పార్టీ ఇంచార్జీ అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీ తన పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సన్నిహితులు, శ్రేయోభిలా షులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను,ఏమిటంటే 10 వ తేదీ నా పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈనెల 10వ తేదీన బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గానీ తన నివాసంలో గానీ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం లేదని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. తాను కూడా స్థానికంగా ఉండడం లేదని, కనుక ఈ విషయాన్ని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు, సహచర ప్రజా సంఘాలకు చెందిన నాయకులు ప్రతి ఒక్కరూ గమనించగలరని కోరారు. స్వతహాగానే పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటాననీ కానీ గత సంవత్సరం నాయకులు కార్యకర్తల ఒత్తిడి వల్ల వారి అభిప్రాయం మేరకు పుట్టినరోజువేడుకలను జరుపుకున్నానని అన్నారు. ఈ సంవత్సరం పూర్తిగా పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని రెడ్డి అప్పల నాయుడు తెలిపారు.

## థింక్ ఇండియా దక్షిణాపథ్ సమ్మిట్ పోస్టర్ ఆవిష్కరణ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** థింక్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 20, 21వ తేదీల్లో తమిళనాడులోని ఐఐటి మద్రాసు (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్)లో నిర్వహిం చనున్న దక్షిణాపథ్ సమ్మిట్ పోస్టర్ ను ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలోని ప్రజానీకం ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సామాజిక, ఆర్థిక, సాంకేతిక సవాళ్ళను పరిష్కరించటమే ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ఐఐఎస్సి, ఐఐటి,ఎన్ఐటి, ఐఐఎంఎస్, ఎన్ఎల్ యూఎస్ వంటి ప్రముఖ జాతీయ విద్యా సంస్థల నుంచి విద్యార్థులు,పరిశోధకులు,ఆచార్యులు హాజరవుతారన్నారు. ఒకరి ఆలోచనలు మరొకరు పంచు కునేందుకు, భారత్ సమగ్ర అభివృద్ధిని రూపొందించేందుకు ఈ సమ్మిట్ చక్కటి వేదికగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, అసోసియేట్ డీన్ లు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కార్తికేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా వైఎస్సార్సీపి





**– ర్యాలీలో పాల్గొన్న జిల్లా నాయకులు ముదునూరి,కొట్టు,కారుమూరి**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** అన్నదాత కు అండగా ఎరువులు కొరత ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ పై మాజీ శాసన సభ్యులు మాజీ డిప్యూటీ సీఎం మాజీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణ రాజు,మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం వైఎస్సార్సీపీ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వచ్చి ఆర్డిఓకు వినత పత్రం అందించారు.

ఈ క్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున 6 గంటల నుంచి పహారా కాశారు. రూరల్ మండల రైతులు, పెంటపాడు మండల రైతులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు స్వర్ణయుగంగా ఉండేది. వెన్నుముక అయినా రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని అన్నారు. సంవత్సరంన్నర అయినా కూడా పూర్తి స్థాయిలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేని పరిస్థితి దాపురించింది. రైతు పక్షాన పోరాటం చేస్తుంటే కూటమి ప్రభుత్వం ఆంక్షల పేరుతో నిర్బంధించడం దురదృష్టకరం అని, యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులును వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని,ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఉచిత పంటల భీమాను పునరుదించి అందరకి వర్తింపజేయాలి. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలనీ రైతులకు సత్వరమే గిట్టుబాటు ధరలు అదుపులోకి తేవాలని, ఉల్లి రైతులను, వ్యవసాయదారులను ఆదుకోవాలని సూచించారు. పలువురు వక్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్సచే సాల్మన్ దొరకు అరుదైన గౌరవం




**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్( ఇండియా) జాతీయ సమావేశాల్లో భాగంగా విజయవాడలో జరిగిన యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో వివిధ రంగాల్లో రాణించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే వారికి యూనియన్ గుర్తించి పురస్కారాలు అందించింది. ఈ క్రమం లో రాష్ట్రం నుంచి జర్నలిస్టుగా మూడు దశాబ్దాల పాటు సామాజిక సేవలు అందిస్తూ,ఆదర్శంగా నిలుస్తున్న మండలం లోని నెగ్గిపూడి కి చెందిన గుత్తుల సాల్మన్ దొరను ఘనంగా సత్కరించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ, ఆర్జేడీ టెల్లా కస్తూరి,ఉపాధ్యక్షురాలు కవిత, యూనియన్ నేతలు,పెన్ జాతీయ నాయకులు బడే ప్రభాకర్,నాగేశ్వరరావు, సింహాద్రి కృష్ణ ప్రసాద్, సారంగపాణి అయ్యంగార్, తాడి రంగారావు గడ్డిపాటి సుధీర్ బాబు, గరికిపాటి వెంకట సాంబశివరావు, అప్పికట్ల శ్రీనివాసరావు,తోట భావనారాయణ కోట సుబ్బారావు, బాల దుర్గా రామ ప్రసాద్ లేబాక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 11,12 తేదీల్లో సామూహిక ఎలుకల నివారణ

### – మండల వ్యవసాయ అధికారి జ్యోషిలా

**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు, కంసాల బేతపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అడబాల జ్యోషీల మాట్లాడుతూ ఈనెల 11,12 తారీకులలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున రైతులందరూ 11వ తారీఖున తమ పొలాల గట్ల చుట్టూ ఉన్న బోరియలను గుర్తించి మరుసటి రోజు అనగా 12వ తారీకున వ్యవసాయ శాఖ వారు ఉచితముగా బ్రోమోడియాలెన్ విషపు ఎరా ఎలుకల మందును సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ తమ రైతు సేవ పరిధిలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ప్రజాప్రతినిధులు,గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు.

# గాయపడిన యువకులను పరామర్శించిన ఎమ్మెల్యే కామినేని





**– ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్ ,సిసి రోడ్ నిర్మిస్తామని హామీ**

**ఏలూరు / కైకలూరు, మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ నెల 5వ తారీఖున కైకలూరులో జరిగిన ఘర్షణలో గాయపడిన దానగూడెం గ్రామ యువకులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం దానగూడెం గ్రామములో బాధిత కుటుంబ సభ్యులను ,గ్రామస్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గాయపడిన యువకులతో మాట్లాడానని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఇకపై ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటానని సంఘటనకు కారకులైన వారు పోలీస్ అదుపులో వున్నారని తెలిపారు. అనంతరం గ్రామస్థుల పలు సమస్యలు తెలుపగా ఊరిలో పర్యటించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గ్రామానికి రోడ్లు ,కమ్యూనిటీ హల్ కోరగా తక్షణమే స్పందించి ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు ,నరేగా నిధులతో సీసీ నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు.

ఇకపై నియోజకవర్గంలోని ప్రజలందరూ కులాలు మతాలకు అతీతంగా సోదరుల వలే కలిసి ఉండాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహుల వలలో పడకుండా జాగ్రత్త వహించాలి అని అన్నారు. గ్రామస్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కామినేని కి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అభ్యుదయ రైతు కలిదిండి రంగరాజు మృతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** పొలమూరుకు చెందిన నూతన పోకడలతో సేంద్రియ, ఆక్వా కల్చర్ సాగు చేసే ఆదర్శ రైతు కలిదిండి రంగరాజు (71) మంగళవారం మధ్యాహ్నం అనారో గ్యంతో బాధపడుతూ హైదరా బాదులో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇద్దరు కుమా రులు ఉన్నారు. చిన్న కుమారుడు శిరీష్ రాజు జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. రంగరాజు తెలుగుదేశం ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో పని చేశారు. అమరావతి రాజధాని రైతులు పోరుబాటకు, రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేసిన రైతులకు బాసటగా నిలిచి లక్ష రూపాయలు విరాళం చెక్కును అందజేశారు. రైతు బాంధవుడుగా రైతాంగానికి తలలో నాలుగుగా వ్యవహరించే ఆదర్శ రైతు రంగరాజు మృతి పట్ల పలువురు రైతులు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. పొలమూరులో ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుమారుడు శిరీష్ రాజు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి కారుమూరి విమర్శలు సరికాదు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** రైతులకు అన్నివిధాలుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం పై మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరావు విమర్శలు చేయడం సరికాదని కె. ఇల్లిందలపర్రు సోసైటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ గణేష్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఎగొట్టిన బకాయిలను వెంటనే చెల్లించమన్నారు. దీనిని రైతులను ఇబ్బంది పెట్టడమంటారా అని ప్రశ్నించారు. ప్రజల బాగులు మర్చి కుతంత్రాలు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైసిపి నాయకులు ఈ చిల్లర పనులు మానుకోవాలని హితావు చెప్పా రు. కార్యక్రమంలో గోగు వడ్డీకాసులు,బొల్లెంపల్లి వెంకటేశ్వరావులు మాట్లాడుతూఉన్నత పదవులు చేసి మతి స్థిమితం లేనివారిలా మాట్లాడుతున్న మాజీ మంత్రి ఒకసారి గతాన్ని గుర్తుకుతెచ్చు కోవాలన్నారు. రైతులను ఇస్తానుసారంగా మాట్లాడి ఇప్పుడు రైతులపై అంత ప్రేమ చూపించడలో ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదని అన్నారు. కార్యక్రమంలో మట్టా ఆంజనేయులు,రైతులు పాలొన్నారు.

## వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షుడిగా తొర్లపాటి శ్రీనివాస్‌కు బాధ్యతలు



**కొయ్యలగూడెంరూరల్ మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం అధికారం లోకి రావడానికి శక్తివంచన లేకుండా సమర్థవంతంగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని కొయ్యలగూడెం మండలం ప్రచార కార్యదర్శిగా నియమితులైన తొర్ల పాటీ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ పదవిని ఇచ్చిన పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. రానున్న 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి సహాయ సహకారాలను అందిస్తానని తెలియజేశారు. ఈ పదవి చేపట్టుటకు కృషి చేసిన వైసిపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## 12న ఏలూరు కలెక్టరేట్లో 'దిశ' సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈ నెల 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్,జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని శ్రీహరి తెలియజేసారు.

# టిడిపి జిల్లా అధ్యక్ష పదవి సీనియర్ నేత, ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు 'జయ్యవరపు' కే ఇవ్వాలి

– పార్టీ అధిష్టానానికి మండల టిడిపి నేతల వినతి



**టినరసాపురం మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్ష పదవి వైశ్య సామాజిక వర్గానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ మూర్తికే కేటాయించాలని పలువురు కోరారు. కె జగ్గవరంలోని గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ మూర్తి నివాసం వద్ద టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణా రావు గౌడ్ అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి అంకిత భావంతో క్రమ శిక్షణ గల కార్యకర్తగా పార్టీకి సేవలు అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు జయ్యవరపు నిర్వహించినట్లు తెలిపారు. టిడిపి పార్టీలో మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పార్టీ,నామినేటెడ్ పదవులు చేపట్టి పార్టీకి మంచి పేరు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైశ్య సామాజిక వర్గం 90శాతం తెలుగు దేశం పార్టీలోనే కొనసాగుతున్నారని జనాబా ప్రాతిపదికన కూడా ఆర్య వైశ్యలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కలిపించాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి జయ్యవరపు శ్రీరామ మూర్తికి కేటాయిస్తే అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో,చిత్తశుద్ధితో పని చేస్తారన్నారు. ఇప్పటి వరకు పార్టీకి చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి,కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జయ్యవరపు శ్రీనివాస రావు,పివిఎస్ఎస్ రామ లింగేశ్వరరావు, కోరుకొండ వెంకట భద్రం,కాసన్నేని మాధవ రావు, బొందలపాటి సత్య నారాయణ,భీమవరపు ప్రసాద్, బొందల పాటి గోపాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

– తోకతిప్ప పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి అని, గ్రామాలను యుద్ధ ప్రాతిపదికన గ్రామాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం తోకతిప్ప గ్రామంలో సుమారు రూ 18 లక్షలతో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. రూ 18 లక్షలతో అధునాతనమైన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఈ గ్రామాల్లోనూ సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే మంచినీటి సమస్యను తీరుస్తామని, రెండు ప్రధాన రహదారులకు రోడ్లు వేయిస్తామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తెలుగు మహిళలు, పంచాయతీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## పతనమైన కర్నూలు ఉల్లి ధర

– మార్కెట్‌ను సందర్శించిన ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మార్కెట్లో కర్నూలు ఉల్లి ధర పతనమైపోతూ వస్తుంది. ఉల్లిపాయలు కుళ్ళిపోవడంతో కొనుగోలు చేయడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకురాని సమయంలో మార్కెట్ ను సందర్శించి పరిస్థితిని పరిశీలించిన ఆర్డీవో. ఉల్లిపాయలు వర్తక సంఘం అధ్యక్షులు నంద్యాల కృష్ణమూర్తిని కలిసి రైతులను ఆదుకునే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరిన ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో. వచ్చిన ఉల్లిపాయలను తాము ఆక్షన్ వేశామని, నాసిరకంతోపాటు కుళ్ళిపోతుండడంతో కొనుగోలుకు ఎవరు ముందుకు రావడం లేదని కృష్ణమూర్తి తెలియజేశారు. ఈతరుణంలో ఆర్డీవో వ్యాపారస్తులతో, రైతులతోనూ మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలు : 6ఎ కేసు నమోదు



**కొయ్యలగూడెంరూరల్,మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం మండలంలో రాజవరం, ఎర్రంపేట గ్రామాలలో ఎరువుల దుకాణాలను మంగళ వారం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ పి. శివరామకృష్ణ, ఎస్సై. కే .సీతా రాంబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వి.ఎన్. పోసారావుతో కలిసి సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో రాజవరం గ్రామంలో గల ఎంఎస్ సత్య శ్రీ దుర్గ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా ఎస్.ఎస్.పి. 99 బస్తాలు, యూరియా 8 బస్తాలు నిల్వ ఉండడంతో దుకాణ యజమానిపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని, వీటి విలువ 1,59, 995 రూపాయలు ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఎరువుల దుకాణాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని డీలర్లు,యూరియాతో కలిపి రసాయనకి ఎరువులు ఇవ్వడం వంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోసా రావు డీలర్లకు తెలియజేశారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ మహేష్



**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక కోసం ఇతర టిడిపి ఎంపీలతో కలిసి ఉదయం 9.30లకు పార్లమెంట్ కి చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు భవనంలోని ఎఫ్– 101 వసుధ హాల్‌లో జరుగుతున్న పోలింగ్‌లో పాల్గొని ఓటు వేసారు. అంతకు ముందు ఉదయం 10 గంటలకు ప్రధాని మోడీ తొలి ఓటు వేశారు. ఆనంతరం తమకు కేటాయించిన సీరియల్ నంబర్ల ప్రకారం వివిధ పార్టీల ఎంపీలు వరుసగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆరు గంటలకు ఓట్ల కౌంటింగ్ చేపడతారు. పార్లమెంట్లో ఇప్పుడున్న బలాబలాల ప్రకారం ఎన్డీఏ అభ్యర్థి గెలుపు సునాయాసమేనని భావిస్తున్నారు. ఈసందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఘనవిజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## సోమయ్య వెంటే ఉంటాం

– మార్బుల్స్ ,గ్యాస్ గోడౌన్ ,టిప్ టాప్ ముఠా వర్కర్లు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మా ముఠా కార్మికులకు యూనియన్ పెట్టి, రేట్లు పెంచి,గత పాతిక సంవత్సరాలుగా మాకష్ట సుఖాల్లో తోడుగా ఉన్న సోమయ్య వెంటే ఉంటామని ఏలూరు సత్రంపాడుకు చెందిన మార్బుల్స్ ముఠా వర్కర్లు, గ్యాస్ గోడౌన్ వర్కర్లు,టిప్ టాప్ ముఠా వర్కర్లు 20 మంది ప్రతిజ్ఞ చేశారు. 40 సంవత్సరాలు నిస్వార్థ సేవ చేసిన సోమయ్యను పార్టీ నుండి వెల్లగొట్టడం చాలా అన్యాయం అని అన్నారు. ఈ మేరకు వారు స్థానిక సత్రంపాడు మార్బుల్స్ షాపుల వద్ద అందరూ సోమయ్యతోనే ఉంటామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సుంకర సూర్యనారాయణ, కిలారి అప్పారావు, కార్మికులు సారిక సీతం నాయుడు, కోరాడ సన్యాసిరావు, జి.గోవిందు, ఇద్దిబింది లక్ష్మణ్ రెడ్డి, బోయిన దిబ్బరాజు,లంకలపల్లి జగదీష్, మెంటాడ సత్యనారాయణ తదితరులు ఒక ప్రకటలో తెలిపారు.

## ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన

– సరఫరా,పంపిణీలపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మోతాదుకు మించి ఎరువుల వినియోగం వలన కలిగే అనర్థాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల సరఫరా,పంపిణీలపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఉన్నాయని,అయినప్పటికీ సాగులో నిర్దేశించిన మోతాదుకు కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులు వినియోగం కారణంగా భూసారం దెబ్బతినడంతోపాటు, మనుషుల ఆరోగ్యాలకు ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయన్న విషయాలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవగాహన కలిగించాలని,ఈ అంశంపై ముద్రించిన వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేయాలని,సొసైటీలలో, రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఉద్యానవన రైతులకు కూడా ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై అవగాహన కలిగించాలన్నారు. అవగాహన కార్యక్రమాల వివరాలను వ్యవసాయ శాఖ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అదేవిదంగా నానో ఎరువుల వినియోగంపై కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా సొసైటీలలో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిల్వలు,రాబోయే వారానికి అవసరమైన ఎరువుల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్. ప్రసాద్ గుప్త, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.